# తెలుగు సాహిత్యంపై గాంధీజీ ప్రభావం

**డా. జి.వెంకటరమణ**

*తెలుగు అధ్యాపకులు, ANR కళాశాల, గుడివాడ ,కృష్ణా జిల్లా ,ఆంధ్ర ప్రదేశ్*

**Received: Sep. 2019 Accepted: Oct. 2019 Published: Nov. 2019**

ఈ శతాబ్దంలో జాతీయోద్యమం మన దేశాన్నీ, తెలుగు నేలనూ కుదిపేసిన ఉద్యమాల్లో ప్రముఖమైనది. ఈ మహోద్యమం మొత్తం భారతీయ సాహిత్యాన్నీ, అలాగే తెలుగు సాహిత్యాన్నీ ఎంతగానో ప్రభావితం చేసింది.జా తీయోద్యమ సాహిత్యం చిలకమర్తి వారి 'భరత ఖండంబు' పద్యంతోనే ప్రారంభమైందని ఈనాటికీ చాలా మంది సాహితీవేత్తలు విశ్వసిస్తున్నారు .అయితే ఈ పద్యానికి ప్రాణభూతమైన ప్రేరణలు 1905 డిసెంబర్ 15 నాటి 'కృష్ణాపత్రిక'లో అచ్చయిన 'ది క్రై ఆఫ్ మదర్ ఇండియా' గీతంలో ఉన్నాయి .

**చిలకమర్తి లక్ష్మీనరసింహం :** దేశమాత అనే వారపత్రిక ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వ్యాసాలు వ్రాశారు. మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికా నుండి రాకముందే చిలకమర్తి హరిజనుల కోసం ఒక పాఠశాలను ఆరంభించాడు . బ్రిటిష్ పాలనను నిరసిస్తూ చిలకమర్తి లక్ష్మీనరసింహం రచించిన ప్రసిద్ధమైన పద్యం:

**"భరతఖండంబుచక్కనిపాడియావు/హిందువులులేగదూడలైఏడ్చుచుండ**
**తెల్లవారను గడుసరి గొల్లవారు/పితుకుచున్నారు మూతులు బిగియగట్టి"** అని తన వ్యతిరేఖతాని తెలియజేశాడు.

**అజ్ఞాత కవి కవిత :** బెంగాల్ విభజనతో జాతిజనుల సమరనాదంగా మారిన బంకించంద్రుని 'వందేమాతరం' ప్రేరణతో ఒక అజ్ఞాత కవి ఈ ప్రబోధ గీతాన్ని ప్రకటించారు. " హిందువులారా ఎన్నాళ్లీ గతి !/ మందమతులరై యాటికి జెడెదరో/నందనులగు మీరందఱు స్రుక్కగ/ యెందుకు నా బ్రతుకితరుల కోసమ/ నా వంటను గల సారంబంతయు/ నా వంతయు లేకే వెలికేగెను/ చేవ చెడిన నేనే విధి బ్రతుకుదు/ జీవించిన సార్థక్యంబేమిక/ దూడనోరు గొట్టి ద్రోహంబు గొల్లలు/ పాడి సమస్తము పరులకమ్ము గతి/ కూడు లేని నా కొడుకుల గాదని/ యేడకో నా ధనమెల్లను బోయెడి/ చీము నెత్తురు చిక్కెనో లేదో/ ఏమెయి బ్రతుకుదునీ - దుర్దశతో/ ప్రేమ జూపరేజూపరే ప్రేమ -/ రామనా లావు చెడియెనిక ! రామ !/ ఇకనైనను మీరెల్లరు సోదరులై/ప్రకటింపుడు నాపై ప్రేమమ్మును' అంటూ సాగుతుంది గీతం.

**రవీంద్రనాధ టాగోర్ :** బెంగాల్ విభజన రోజుల్లో దేశభక్తి గీతాల్ని రచిస్తూ, ఆలపిస్తూ ప్రజలను ముందుకు నడిపారు

**లియో టాల్‌స్టాయ్ :** రాసిన ది కింగ్డమ్ ఆఫ్ గాడ్ ఈజ్ వితిన్ యు )The Kingdom of God is Within You), జాన్ రస్కిన్ యొక్క అన్టూ దిలాస్ట్ )Unto the Last) అనే గ్రంథాలు ఆయనను బాగా ప్రభావితం చేశాయి .కాని,అన్నిటికంటే అత్యధిక ప్రభావం చూపిన గ్రంథము **భగవద్గీత**. గీతా పఠనం వల్ల ఆయనకు ఆత్మజ్ఞానము యొక్క ప్రాముఖ్యతా, నిష్కామ కర్మ విధానమూ వంటబట్టాయి .అన్ని మతాలూ దాదాపు ఒకే విషయాన్ని బోధిస్తున్నాయని కూడ ఆయన గ్రహించాడు . దక్షిణాఫ్రికాలో "ఫీనిక్స్ ఫార్మ్", "టాల్ స్టాయ్ ఫార్మ్ "లలో ఆయన సామాజిక జీవనాన్నీ, సౌభ్రాతృత్వాన్నీ ప్రయోగాత్మకంగా అమలు చేశాడు .ఇక్కడ వ్యక్తులు స్వచ్ఛందంగా సీదా సాదా జీవితం గడిపేవారు -కోరికలకు కళ్ళెం వేయడమూ, ఉన్నదేదో

నలుగురూ పంచుకోవడమూ, ప్రతి ఒక్కరూ శ్రమించడమూ, సేవా దృక్పథమూ, ఆధ్యాత్మిక దృక్కోణమూ ఈ జీవితంలో ప్రధానాంశాలు .గాంధీ స్వయంగా పంతులుగా, వంటవాడిగా, పాకీవాడిగా ఈ సహజీవన విధానంలో పాలు పంచుకొన్నాడు.

**గురజాడ అప్పారావు:** గురజాడ అప్పారావుగారి దేశమును ప్రేమించుమన్నా అనే గేయం తెలిసిన వారుండరంటే అతిశయోక్తి కాదేమో .ఈ గేయానికి వివరణ విశ్లేషణ అవసరం లేదనుకుంటాను .

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా.
వొట్టిమాటలు కట్టిపెట్టోయ్
గట్టి మేల్ తలపెట్టవోయ్ !
పాడిపంటలు పొంగిపొర్లే
దారిలోనువ్వుపాటుపడవోయ్,
తిండి కలిగితే కండకలదోయ్
కండగలవాడేను మనిషోయ్ !
ఈసురోమని మనుషులుంటే
దేశమే గతి బాగుపడునోయ్ ?
బల్గుకొని కళలెల్ల నేర్చుకు
దేశి సరుకులు నించవోయ్ !
అన్ని దేశాల్ క్రమ్మవలెనోయ్
దేశి సరుకులునమ్మవలెనోయ్
డబ్బు తేలేనట్టి నరులకు
కీర్తి సంపద లబ్బవోయ్ !
వెనుక చూచినకార్యమేమోయ్
మంచి గతమునకొంచెమేనోయ్
మందగించకముందుఅడుగేయ్
వెనుకపడితే వెనెకెనోయ్ !
పూను స్పర్థను విద్యలందే
వైరములు వాణిజ్యమందే
వ్యర్థకలహం పెంచబోకోయ్
కత్తివైరం కాల్చవోయ్ !
దేశాభిమానం నాకు కద్దని
వొట్టి గొప్పలు చెప్పుకోకోయ్
పూని యేదైనాను వొక మేల్
కూర్చి జనులకు చూపవోయ్ !
ఓర్వలేమి పిశాచి దేశం
మూలుగులు పీల్చే సెనోయ్
ఒరుల మేలుకు సంతసిస్తూ
ఐకమత్యం నేర్చవోయ్ !
పరుల కలిమికి పొర్లి యేడ్చే
పాపి కెక్కడ సుఖం కదోయ్
ఒకరిమేల్ తన మేలనెంచే
నేర్పరికి మేల్ కొల్లలోయ్ !
సొంత లాభం కొంత మానుకు
పొరుగువాడికి తోడుపడవోయ..
చెట్టపట్టాల్ పట్టుకుని
దేశస్థులంతా నడవవలెనోయ్
అన్నదమ్ములవలెనుజాతులు
మతములన్నీమెలగవలెనోయ్
మతం వేరైతేను యేమోయ్ ?
మనసు లొకటైమనుషులుంటే
జాత మన్నది లేచి పెరిగీ
**లోకమున రాణించునోయ్**
దేశమనియెడి దొడ్డవృక్షం
ప్రేమలను పూలెత్తవలెనోయ్
నరులచెమటనుతడిసిమూలం
ధనంపంటలు పండవలెనోయ్
ఆకులందున అణగి మణగీ
కవిత కోయిల పలకవలెనోయ్,
పలుకులను విని, దేశమందభి
మానములుమొలకెత్తవలెనోయ్

**ఇతరకవులు**:కాలంలోయజ్ఞనారాయణ ఇచ్ఛాపురపు 'భారతమాత' అనే నాటకాన్ని రాశారు.**మాగంటి అన్నపూర్ణాదేవి**వ్యవసాయశాస్త్రంలో పరిశోధన చేశారు .గాంధీజీ గారిప్రభావంతో ఈమె 1919లో **'సీతారామము'**నే నవల రాశారు . గాంధీగారుఈమెని'నాఅభిమానపుత్రిక'అనిమెచ్చుకునేవారు.**కలగరఅన్నపూర్ణాదేవి'నవవర్షస్వప్నం'**అనేనవలనిరాశారు.మాల పల్లినవలరాసినఉన్నవ"భారతీయులుదౌర్జన్యరహితమైనసత్యమార్గమునస్వాతంత్ర్యముసంపాదించిలోకానికి ఆదర్శవంతులైనారని గాంధీని ఉద్దేశించి 1922లోనే రాశారు .

**దేవులపల్లి కృష్ణ శాస్త్రి**" :జయ జయ భారత జనయిత్రీ.దివ్యా ధాత్రీ /జయ జయ జయ శత సహస్ర నారా నారీ హృదయ నేత్రీ/జయ గాయక వైతాళిక గల విశాల పద విహరణ /జయ మదీయ మధుర గేయ చుంబితా సుందర చరణా"అనేగేయాన్నిరాశారు.భారతదేశాన్ని ఒకస్త్రీతోపోల్చి రాశారు.సువిశాలభారతదేశాన్నిసుందరంగా అభివర్ణించారు .

**మంగిపూడి వేంకటశర్మ :** ఈయన 1924లో గాంధీ శతకం రాశారు .

**గుర్రం జాషువా :**జాషువా 'బాపూజీ 'అనే ఖండ కావ్యంలో 'వినతి'అనే ముందుమాటలో 'బాపూజీ 'మరణ వార్తను విన్న జాషువా ఇలా స్పందించారు.

"మహాత్ముని అకాలమరణమునకు విశ్వంభరా నేత్రము చెమ్మగిల్లినది .భారత స్వేచ్ఛకై వ్యయించక మహాత్ముడు దాచుకొన్న రక్త కణములేదు .అతడే భరత వర్షము .భరత వర్షమే బాపూజీ .ఒక ప్రత్యేక వ్యక్తి కాదు.నలుబదికోట్ల భారతియులతడు .ప్రపంచ చరిత్రలో నెట్టివాడు నేయుగమున గడింపని అమర కీర్తిని అతడార్జించి అనుకగు బిడ్డలగు భారతీయుల కంకిత మొనర్చినాడు . **ప్రతిఫలంగా తనకు లభించినది భాష్మస్వరుపం .బలవన్మరణం అది తలపరాని విషమ ఘడియ .నాడు రాలిన యశ్రుకణములే యీ కావ్యం.** భారత కవులిప్పటికే పరిపరివిధాల వాపోయి తాతనర్చించి ఋణవిముక్తులయినార"ని తన దుఃఖాన్ని వెలిబుచ్చారు.

జాషువా పరిశీలనా దృష్టి కలిగిన కవి దేనినయినా అనుభూతుల్ని ప్రధానంగా చేసుకొని కవిత్వీకరిస్తారు.గాంధీ గారి మరణ సందర్భంలో రాసినదే ఈ 'బాపూజీ 'అనే ఖండకావ్యం .జాషువా ఈ కావ్యాన్ని శ్రీ తిక్కవరపు రామిరెడ్డి గారికి అంకితమిచ్చారు . రామిరెడ్డి సహృదయులు ఔదార్యంగలవారు ,నిగర్వి ,కళాపోషకలు అనే విషయాన్ని జాషువా చెప్పిన కృతిపతి ప్రశంస లో మనకు అవగతమవుతాయి.

**అల్లుండ్రుస్ గొమరుల్ గుమారితలు దేశారధనాసాధనో/త్ఫుల్లాంతఃకారణుల్ నిగర్వులు కళాపూర్ణేంద్రులై కొల్వగా**
**యిల్లాల్లేని విచారముస్ మరచి సాహిత్యంబు పోషించుచుస్/నెల్లూర్సీమకు రామిరెడ్డి యొక మాణిక్యంబుగా వెల్గెడిస్**
పైపద్యంలో రామిరెడ్డి కుటుంబమంతా దేశభక్తి గలవారనీ,భారత జాతీయ పోరాట యోధులనీ తెలుస్తుంది.

> **"గోచిపాత గట్టుకొని జాతి మానంబు/నిలిపినట్టి ఖదరు నేతగాడు**
> **విశ్వ సామరస్య విజ్ఞాన సంధాత/కామిత ప్రధాత గాంధీ తాత"**జాషువా –బాపూజీ1122.P-

కేవలం ఒక గోచిపాత కట్టుకొని యావద్భారత జాతి మానాన్ని ,ఆత్మాభిమానాన్ని నిలిపిన ఖద్దరు నేతగాడు గాంధీ .విశ్వ శాంతి , విజ్ఞానాలకు సంధాన కర్త గాంధీ .గాంధీ గురించి ఎవరెవరేమనుకోన్నారో ఈ కింది పద్యంలో గమనించవచ్చు.

**“అచ్చపు గ్రైస్తవుండనుచు నంజలి బట్టిరి క్రైస్తహితమ్ముల్**
**పొచ్చెము లేని బౌద్ధుడని పూజలొనర్చిరి బౌద్ధభిక్షకుల్**
**మచ్చరకించి మా ముసలమానని పల్కెదురుష్కలోకముల్**
**అచ్చ మహాత్ముడన్నడి కర్షుడు గాంధి ఫకీరుడెంతమున్”** జాషువా–బాపూజీ –పు–P.1123 క్రైస్తవులు

అచ్చమైన క్రైస్తపుడని మెచ్చుకున్నారు.బౌద్ధభిక్షకులు పోచ్చెములేని భౌద్ధుదని పూజలు చేశారు .ముస్లింలు మా ‘ముసల్మాన్ ’ అని సొంతం చేసుకున్నారు .అందరికీ అందరివాడయ్యుడు గాంధీ ఫకీరుడు అని జాషువా పేర్కొన్నాడు.

**డి.వి.ఈశ్వర్లు** : మహా భాషిత రత్నాకరం అనే పుస్తకాన్ని గాంధీగారు రాశారు .దీన్ని డి.వి.ఈశ్వర్లు గారు సంపాదకత్వం వహించి 1932లో పుస్తక రూపంలోకి తీసుకొచ్చారు .**మహా భాషిత రత్నాకరంలో** సత్యపథము, హింసా స్వరూపము, బ్రహ్మచర్యము, పరద్రవ్య విముఖత్వం, స్వార్థ విరహి తత్వం , నిర్భ్యతత్వం,అస్పృశ్యత,కాయకష్టం,మతం వినయం,ప్రమాణం యజ్ఞం,భగవద్గీత ,స్త్రీలస్థితి,స్వదేశ వ్రతం ,కర్మయోగం ,దౌర్జన్యమునకు ప్రతి క్రియ ,భగవంతుని యాచింత్యాద్భుత శక్తి ,ఉపదేశ రత్నములు ,జ్ఞాన యోగం, ప్రార్థన అనే అంశాలు చోటు చేసుకున్నాయి .

**శ్రీ ధూళిపాళ్ళ రామమూర్తి :**‘బాలానంద పూజ్య బాపూజీ’ శ్రీ ధూళిపాళ్ళ రామమూర్తి గారు రాశారు .ఇందులో గాంధీజీ గారి జీవిత విశేశాల్ని , అనుభవాల్ని ఉద్యమ విషయాలను రాశారు .

**బసవరాజు అప్పారావు “ :కొల్లాయి గట్టితే నేమీ/ మా గాంధీ /కోమటై పుట్టితేనేమీ?**/కొల్లాయి.../వెన్నపూసా మనసు/ కన్నతల్లి ప్రేమ/ పండంటి మోముపై /బ్రహ్మ తేజస్సు /కొల్లాయి/...నాల్గుపరకాల పిలక/నాట్యమాడే పిలక/నాలుగూ వేదాలా /నాణ్యమెరిగిన పిలక /కొల్లాయి /...బోసి నోర్విప్పితే /ముత్యాల తొలకరే /చిరునవ్వు నవ్వితే /వరహాల వర్షమే /కొల్లాయి /...చక చక నడిస్తేను / జగతి కంపించేను /పలుకు పలికితేను /బ్రహ్మ కొక్కేను /కొల్లాయి /...వాసికుడు క్షత్రియుడు /కాలేద బ్రహ్మ ఋషి /నేడు కోమటి బిడ్డ /కూడా బ్రహ్మర్షియే /కొల్లాయి ”...అంటూ సాగే ఈ కవితలో గాంధీగారి సమగ్ర వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించారు బసవరాజు గారు .
**రాయప్రోలుసుబ్బారావు :** ఈపేరు వినగానే మనకు ‘ఏ దేశమేగినా ఎందుకాలిడినా’ అనే దేశభక్తిగేయంమదిలోకొస్తుంది.

**ఏ దేశమేగినా ఎందుకాలిడినా**
**ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిని**
**పొగడరా నీ తల్లి భూమి భారతిని**
**నిలుపరా నీ జాతి నిండు గౌరవము**
ఏ పూర్వ పుణ్యమో, ఏ యోగబలమో
జనియించినాడ ఏ స్వర్గఖండమున
ఏమంచి పూవులన్ ప్రేమించినావో
నిను మోసె ఈ తల్లి కనక గర్భమున
లేదురా ఇటువంటి భూదేవి యెందు
లేరురా మనవంటి పౌరులింకెందు
సూర్యుని వెలుతురుల్ సోకునందాక
ఓడల జెండాలు ఆడునందాక.
అందాకగల ఈ అనంత భూతలిని
మన భూమి వంటి చల్లని తల్లి లేదు
పాడరా నీ తెలుగు బాలగీతములు
పాడరా నీ వీర భావ భారతము.

తమ తపస్సులు ఋషులు ధారవోయంగ
శౌర్యహారము రాజచంద్రులర్పింప
భావ సూత్రము కవిప్రభువు లల్లంగ
రా దుగ్దము భక్తరత్నముల్ పిదుక.
దిక్కుల కెగదన్ను తేజమ్ము వెలుగ
రాళ్ళ తేనియలూరు రాగాలు సాగ
జగముల నూగించు మగతనం బెగయ
సౌందర్యమెగ బోయు సాహిత్యమలర
వెలిగినదీ దివ్యవిశ్వంబు పుత్ర
దీవించె నీ పుణ్యదేశంబు పుత్ర
పొలముల రత్నాలు మొలిచెరా యిచట
వార్ధిలో ముత్యాలు పండేరా యిచట.
పృథివి దివ్యౌషధుల్ పిదికెరా మనకు
కానల కస్తూరి కాచెరా మనకు
అవమానమేలరా? అనుమానమేల?
భారతీయుడనంచు భక్తితో పాడ.

**కె : కేసరి .ఎస్ .మహాత్ముడు** విజయవాడలో పూరించిన పాంచజన్యమును,మొదట విన్నప్పటినుండి తనలో కల్గిన మార్పులను **'చిన్ననాటి ముచ్చట్లు'** అనే పేరుతో క్లుప్తం గా రాశారు.

**తుర్లపాటి కుటుంబరావు : నా కలం నా గళం -అనేది ఈయన** ఆత్మ కథ.1946 లో మహాత్మాగాంధి మద్రాసులో జరుగుతున్న దక్షిణ భారత హిందీ ప్రచార సభ రజతోత్సవాలకు రైలులో వెడుతూ మార్గం మధ్యలో విజయవాడలో కొంచెంసేపు ఆగారట . అంతకు పూర్వం గాంధీజీ విజయవాడ నాలుగు సార్లు వచ్చినా, ఆయనను సందర్శించడానికి తనకు అవకాశమే రాలేదట . గన్నవరంలోని కొందరు పెద్దలు గాంధీజీ సందర్శనార్థం విజయవాడ వెడుతుంటే, వారితో పాటు తాను కూడా వెళ్లాడట.అప్పుడు తుర్లపాటికి ఈ గజల్ గుర్తుకొచ్చిందట."మరల ఈ దారిని వస్తానో,రానో .అందరినీ ప్రేమించు" చివరగా ఒక మాట జాతి, మత, కుల, వర్ణ, వర్గ, స్త్రీ, పురుష విభేదాలకు అతీతమైన,మనిషి మనిషిపట్ల మనిషిగావ్యవహరించే మానవీయవ్యవస్థ మనలక్ష్యం కావాలి"అనంటారు తుర్లపాటివారు.

అలాగే ఈయన రాసిన ఇంకొక కవిత **"శిలలు పొంగిన జీవగడ్డయు /పాలు పారిన భాగ్యసీమయు/వ్రాసినది ఈ భరతఖండంబు/భక్తి పాడరా :తమ్ముడా !వేద శాఖలు పెరిగే నిచట /ఆది కావ్యంబందే నిచ్చట /బాదరాయణ పరమ ఋషులకు /పాదు సుమ్మీది చెల్లెలా** /!దేశగర్వము దీప్తి చెందగ/దేశ చరితము తేజరిల్లగ/దేశ మరసిన దీరపురుషుల/తెలిసి పాడర తమ్ముడా!పాండవేయమల పదును కత్తులు/నుండి మెఱసిన మహిత రణకథ/కండగల చిక్కని తెలుంగుల/కలసి పాడవె చెల్లెలా !లోకమంతకు కాక పెట్టిన/కాకతీయుల కదన పాండితి/చీకిపోవని చేవ పదముల/చేర్చిపాడర తమ్ముడా!తుంగభద్రా భంగములతో/పొంగి నింగిని పొడిది త్రుళ్ళీ/భంగపడని తెలుంగు నాధుల/పాట పాడవె చెల్లెలా "!లో మన దేశ చరిత్ర ,కావ్యాలు, ఋషులు ,తెలుగు కావ్యాల మాధుర్యం, నదులు , పచ్చని పొలాలు పంటలను చిత్రించారు .

**ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు :** ఈయన గాంధీ శతక వ్యాఖ్యానంరాశారు.దీన్ని మహాత్మాగాంధీ 150 వ జయంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శ్రీ మాన్య మహోదయ బిశ్వభూషణ్ గారు రాజ్ భవన్ లో ఆవిష్కరించారు .దీన్ని1924 లో మంగిపూడి వేంకటశర్మ రాశారు.ప్రసిద్ధ సాహిత్య పత్రిక భారతి ఈ శతక పద్యాలతోనే ప్రారంభం అయింది.గాంధీజీ జాతిపితగా పూర్తిగా గుర్తింపు పొందక ముందే జాతీయోద్యమ కవి అయిన మంగిపూడి వేంకటశర్మ గాంధీని ఒక బుద్ధునిగా, జీసస్ గా సంభావించి రాయడం ఈ శతకంలోని విశేషం.గాంధీజీ ఆత్మకథ పుస్తక రూపంగా వెలువడక ముందే గాంధీజీ చరిత్రను ప్రశంసిస్తూ పద్యరూపంలో రాయడం ఈ శతకంలో మరో విశిష్టత .ఇటువంటి శతకాన్ని ఆచార్య బూదాటి మళ్ళీ వెలుగులోకి తేవడం అభినందనీయమని గవర్నర్ ప్రశంసించారు . ఈతరానికిగాంధీజీఆశయాలవారసుల్నితయారుచేయాల్సినబాధ్యతఆచార్యులకు, అధ్యాపకులకుఉందని ఉద్బోధించారు.

**ముగింపు :**గాంధీజీ ప్రేరణతోఎంతో మంది కవులు కళాకారులు ప్రేరేపణనొంది అనేక రచనలు చేశారు.భారత ప్రజల్ని చైతన్యవంతం చేశారు.జాతీయోద్యమంలో రైతులు,కార్మికులు విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య సంగ్రామానికికృషిచేశారు .కాబట్టి గాంధీ గారి ప్రభావం తెలుగు సాహిత్యంపై ఎంతైనా ఉందని చెప్పవచ్చు .గాంధీజీ గారి సత్య శోధన అనే పుస్తకం ఈనాటికీ అనేకులలో సత్యంవైపు పరిశోధన చేసేటట్లు ప్రేరణనిస్తోంది .

***